సాక్షి
పార్వతీపురం మన్యం

శనివారం । 16 । ఆగస్టు । 2025



కొత్తవలసను ముంచెత్తిన వాన

కొత్తవలస మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది.

- 8లో



రామతీర్థంలో వైభవంగా శ్రావణమాస పూజలు - 8లో

రామతీర్థంలోని మహాలక్ష్మి అమ్మవారిని గాజులతో అర్చకులు సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.



ఉత్తమ ఉద్యోగులు వీరే...

భారతదేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు.

- 8లో

న్యూస్‌రీల్

సమరయోధుల పోరాట ఫలమే స్వాతంత్య్రం

- ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి



జిల్లా పోలీస్‌శాఖ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

పార్వతీపురం రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి పోలీస్ సంప్రదాయ వందనాల నడుమ జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి మాట్లాడుతూ ఎందరో స్వాతంత్య్ర సమరయోధుల పోరాట ఫలితమే స్వాతంత్య్రమని, వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశ సేవకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాలకొండ డీఎస్పీ రాంబాబు, ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, ఎస్‌బీ సీఐ రంగనాథం, సీసీఎస్ సీఐ అప్పారావు, సైబర్‌సెల్ సీఐ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ సీఐ సుధాకర్, ఏఆర్ఆర్ఐలు నాయుడు, రాంబాబు, శ్రీనివాసరావు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

వట్టిగెడ్డలో పెరిగిన నీటి ప్రవాహం



వట్టిగెడ్డలో ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీరు

వీరఘట్టం: గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో వట్టిగెడ్డలో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా నీటిప్రవాహం పెరిగింది. గెడ్డలో ఉన్న మంచినీళ్ల ట్యాంకు మునిగిపోయింది. గెడ్డ పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎ.ఎస్.కామేశ్వరరావు దండోరా వేయించారు. గెడ్డలో నీటి ప్రవాహం పెరిగినా ఎటువంటి ఇబ్బంది లేదని తహసీల్దార్ తెలిపారు.

కోటదుర్గమ్మకు కుంకుమార్చన



ప్రత్యేక అలంకరణలో కోటదుర్గమ్మ



ఆలయ ఆవరణలో సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

పాలకొండ: శ్రావణమాసం నాలుగో శుక్రవారం ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాలకొండ కోటదుర్గమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మువ్వన్నెల సంబరం



ఆకట్టుకున్న గరుగుబిల్లి కేజీబీవీ బాలికల విన్యాసం

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి, పరేడ్ నిర్వహిస్తున్న పోలీసులు

- అట్టహాసంగా స్వాతంత్య్ర దినోత్సవం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సాక్షి, పార్వతీపురం మన్యం/పార్వతీపురం రూరల్:

పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్య్ర వేడుకలు అట్టహాసంగా సాగాయి. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించింది. పోలీసు దళాల నుంచి మంత్రి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సభా వేదిక నుంచి రాష్ట్ర, జిల్లా ప్రగతి నివేదికను మంత్రి చదివి వినిపించారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అర్హులైన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని చెప్పారు. అటు అభివృద్ధిలోనూ, ఇటు సంక్షేమంలోనూ అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని వివరించారు. సమ్మిళిత విధానాలతో అన్ని వర్గాల ప్రయోజనాలకు పెద్దపీట వేశామని, ఎన్నో అంశాల్లో విశేషమైన ప్రగతి సాధించామని ఉద్ఘాటించారు. బిందు, లైకా, శాండీ పేరు గల పోలీసు జాగిలాలు (డాగ్స్) చేసిన ప్రదర్శన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ ప్రభుత్వ విభాగాలు ఆయా శాఖల ప్రగతిని వివరిస్తూ శకటాల ప్రదర్శన చేపట్టాయి. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, వ్యవసాయ శాఖ, డీఆర్‌డీఏ, విద్యాశాఖ, ఐటీడీఏ, మహిళా శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అటవీ, పీ–4, అగ్నిమాపక, విపత్తుల నివారణ నిర్వహణ సంస్థలు ప్రదర్శనలో పోటీ పడగా.. ఐసీడీఎస్ ప్రథమ, విద్యాశాఖ ద్వితీయ, గ్రామీణ నీటి సరఫరా తృతీయ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కన్సోలేషన్ బహుమతులను కైవసం చేసుకున్నాయి.



మొదటి బహుమతి గెలుపొందిన ఐసీడీఎస్ శకటం



రెండో బహుమతి పొందిన జిల్లా విద్యాశాఖ శకటం



మూడో బహుమతి పొందిన గ్రామీణ నీటి సరఫరా శకటం

స్టాళ్ల సందర్శన

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, ఇతర అధికారులతో కలిసి మంత్రి సందర్శించారు. తొలుత పతాక ఆవిష్కరణ సమయంలో చాలాసమయం జెండా తాడు నుంచి విడువలేదు. ప్రసంగం ముగిసిన అనంతరం మంత్రి వేదిక నుంచి కిందకు దిగబోతూ తూలిపడ్డారు. ఈ వేడుకల్లో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి. దేశ భక్తిని చాటేలా పలు పాఠశాలల విద్యార్థులు పోటాపోటీగా నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. గరుగుబిల్లి కేజీబీవీ ప్రథమ, సీతానగరం కేజీబీవీకి ద్వితీయస్థానం రాగా, కేపీఎం హైస్కూల్ తృతీయ, సీతంపేట కేజీబీవీ బాలికలు కన్సోలేషన్ బహుమతులను అందుకున్నారు.

ప్రతిభ పురస్కారాలు ప్రదానం

వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సేవకులకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి మంత్రి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 589 మంది అధికారులు, సిబ్బంది ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.



అబ్బురపరిచిన జాగిలాల విన్యాసాలు



థింసానృత్యం చేస్తున్న విద్యార్థినులు



వివిధ రాష్ట్రాల సంప్రదాయాల్లో నృత్య ప్రదర్శన



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న విద్యార్థులు

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ

- పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- రాష్ట్రంలోని అప్రజాస్వామ్య పరిస్థితులపై రాష్ట్రపతి, సుప్రీంకోర్టు, ప్రధానమంత్రి, కేంద్ర ఎన్నికల సంఘం దృష్టిసారించాలి
- మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు:

రాష్ట్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగానికి బదులుగా మంత్రి నారా లోకేశ్ రచించిన అప్రజాస్వామిక రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర విమర్శించారు. సాలూరు పట్టణంలోని తన గృహం వద్ద విలేకరులతో మాట్లాడారు. ప్రపంచంలో ఉన్న భారతీయులందరూ ఓ వైపు స్వాతంత్య్రదినోత్సవం చేసుకుంటున్న సమయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో పోలీసులు, అధికారుల సాక్షిగా కూటమి నేతలు రిగ్గింగ్‌కు పాల్పడిన చిత్రాలు పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయన్నారు. ఓటుహక్కు వినియోగించుకోనివ్వండని పోలీసుల కాలు పట్టుకున్నా, మహిళలందరూ తమను ఓటువేయనివ్వడం లేదని వాపోయినా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇది ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, స్వాతంత్య్రాలకు కొత్త భాష్యం చెప్పినట్లయిందన్నారు. ఎన్నిల తీరు మారకపోతే రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాల వారికి అన్యాయం జరుగుతుందని వాపోయారు. డబ్బు, అధికారబలం ఉన్నవారికే పదవులు వరిస్తాయని, ప్రజాశీస్సులు ఉన్నవారికి పదవులు వచ్చే అవకాశం ఉండదన్నారు. ఇప్పటికే ఈవీఎంల వినియోగంపై అనేక అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటువంటి ఎన్నికల నిర్వహణ తీరువల్ల భవిష్యత్‌లో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఆంధ్రాలో సాగుతున్న అప్రజాస్వామ్య ఎన్నికల తీరుపై కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, సుప్రీంకోర్టులు దృష్టిసారించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి రిగ్గింగ్ ఎన్నికలు నిర్వహించే బదులు జెడ్పీటీసీ పదవులను సైతం నామినేటెడ్ పదవుల వలే తమ పార్టీవారికి కట్టబెడితే సరిపోతుందని ఎద్దేవా చేశారు.



ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి అరాచకాల చిత్రాలను చూపిస్తూ మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

ఆ ఎన్నికలు రద్దు చేయాలి

అప్రజాస్వామికంగా సాగిన ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలను తక్షణమే రద్దుచేయాలని రాజన్నదొర డిమాండ్ చేశారు. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పింఛన్, రేషన్‌ను లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఇచ్చే వారని గుర్తుచేశారు. నేడు నిత్యావసర సరుకులు కోసం ప్రజలు కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి డిపోలకు వచ్చి సరుకులు మోసుకుని వెళ్లాల్సివస్తోందన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పింఛన్ల పంపిణీలో టీడీపీ నాయకులకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ప్రతినెలా పింఛన్ల పంపిణీలో సచివాలయ ఉద్యోగులతో పాటు వారెందుకు పాల్గొంటున్నారో చెప్పాలన్నారు.

బీసీ మహిళా నేతకు అవమానం!

- చైర్‌పర్సన్ లేకుండానే జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

సాక్షి, పార్వతీపురం మన్యం: ఓ వైపు మహిళోద్ధరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెబుతూనే.. స్త్రీ శక్తి పేరిట ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమని అంటూనే.. స్వాతంత్ర దినోత్సవం రోజున ఓ మహిళా బీసీ నాయకురాలికి కూటమి నాయకులు తీవ్ర అవమానం కలిగించారు. పట్టణ ప్రథమ పౌరురాలైన పార్వతీపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి లేకుండానే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేపట్టారు. పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం చేపట్టిన జెండా ఆవిష్కరణకు ఇన్‌చార్జి కమిషనర్ శ్రీనివాసరాజు ఆమెను పిలిచినట్లే పిలిచి అవమానించారనే వాదనలు వినిపిస్తున్నాయి. తొలుత ఉదయం 7.30 గంటల సమయానికి రావాలని ఒకసారి, మరలా తొమ్మిది గంటలకు రావాలని మరోసారి మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరీశ్వరికి అధికారులు సమాచారం అందించారు. చెప్పిన ప్రకారం ఉదయం 9 గంటల సమయంలో ఆమె కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే రావాలంటూ.. జెండా ఆవిష్కరణ చేయకుండా సుమారు గంటకు పైగా ఆమెను వేచి ఉండేలా చేశారు. తర్వాత ఆమె లేని సమయంలో ఎమ్మెల్యేతో ఆవిష్కరణ చేయించారు. కమిషనర్ నిర్దేశించిన సమయానికి జెండా ఆవిష్కరణ చేయకుండా జాప్యం చేయడంతో చైర్ పర్సన్ గౌరీశ్వరి గంటన్నర పాటు నిరీక్షించి వెనుదిరిగారు. నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ జెండా ఆవిష్కరణ చేయాల్సి ఉంది. తనను పిలిచి అవమానించిన ఇన్‌చార్జి కమిషనర్ శ్రీనివాసరాజుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని చైర్‌పర్సన్ గౌరీశ్వరి తెలిపారు.



చైర్‌పర్సన్ లేకుండానే జెండా ఎగురువేస్తున్న ఎమ్మెల్యే







కూలీలను అడారుగెడ్డను దాటిస్తున్న గిరిజన యువకులు

ఉప్పొంగిన అడారుగెడ్డ

- వరదనీటిలో చిక్కుకున్న కూలీలను ఒడ్డుకు చేర్చిన యువకులు
- కుర్చీలో రోగిని గెడ్డ దాటించిన గిరిజనులు
- గెడ్డలో కొట్టుకుపోయిన ద్విచక్ర వాహనం
- ప్రాణాలతో బయటపడిన పొయ్యిమూల గ్రామ గిరిజనుడు

మక్కువ: వర్షాకాలం వచ్చిందంటే చాలు.. ఆ ప్రాంత గిరిజనులు బిక్కుబిక్కుమంటూ అడారు గెడ్డలో రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. కొందరు గెడ్డలో కొట్టుకుపోయి ప్రాణాలు సైతం విడుస్తున్నారు. స్థానికంగా భారీ వర్షాలు కురవకపోవడంతో శుక్రవారం గెడ్డ గుండా గిరిజనులు రాకపోకలు సాగించారు. గుంటభద్ర గ్రామానికి చెందిన సుమారు 20 మంది గిరిజనులు పక్క గ్రామానికి వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి గ్రామానికి చేరుకునే సమయంలో ఒడిశాలో కురుస్తున్న వర్షాలకు అడారుగెడ్డ ఒక్కసారిగా ఉప్పొంగింది. గిరిజనులు గెడ్డలో చిక్కుకున్నారు. వీరిని స్థానికులు గమనించి వెంటనే తాడు సాయంతో ఒడ్డుకు చేర్చారు. అలాగే, గుంటభద్రకు చెందిన కొండతామర మనోజ్ అనారోగ్యం భారిన పడడంతో గ్రామస్తులు కుర్చీలో గెడ్డ దాటించి దుగ్గేరు ఆస్పత్రికి తీసుకెళ్లారు. సాలూరు మండలం పొయ్యిమూల గ్రామానికి చెందిన ఓ గిరిజనుడు దుగ్గేరు గ్రామ సమీపంలోని అడారుగెడ్డను ద్విచక్ర వాహనంపై దాటుతుండగా గెడ్డ ఉధృతికి వాహనం కొట్టుకుపోయింది. గిరిజనుడు సురక్షితంగా బయటపడ్డాడు.

క్లుప్తంగా

ఎందరో సమరయోధుల త్యాగఫలం స్వాతంత్య్రం

• ఏపీఎస్పీ కమాండెంట్ మలికా గార్గ్



చింతలవలస ఐదవ ఏపీఎస్‌పీ బెటాలియన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కమాండెంట్ మలికాగార్గ్, అధికారులు, సిబ్బంది

డెంకాడ: ఎందరో సమరయోధుల త్యాగఫలం స్వాతంత్య్రమని చింతలవలస ఐదవ ఏపీఎస్పీ కమాండెంట్ మలికా గార్గ్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చింతలవలస ఐదవ ఏపీఎస్‌పీ బెటాలియన్‌లో శుక్రవారం జాతీయ జెండాను కమాండెంట్ మలికా గార్గ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వందల ఏళ్ల పాటు బ్రిటిష్ బానిసత్వం నుంచి భారతదేశం 1947 సంవత్సరం ఆగస్టు 15న విముక్తి పొందిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను వృథా కానివ్వరాదన్నారు. ఉత్తమ సేవలు కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రసంశా పత్రాలను అందేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు జి.లక్ష్మీనారాయణ, ఎస్.బాపూజీ, డీవీ రమణమూర్తి, అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కొమరాడ: కొమరాడ మండలం విక్రంపురం గ్రామానికి చెందిన వుబ్బిశెట్టి చిట్టిబాబు(62) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. ఆయన చెప్పిన వివరాలు.. వుబ్బిశెట్టి చిట్టిబాబు తాపీ మేస్త్రీగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం వర్షం కారణంగా పనిలేక వెళ్లలేదు. తన ఇంటి బయట విద్యుత్ వైర్ వేలాడుతుండగా ప్రమాదవశాత్తు తగిలి షాక్ గురై కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

వీరఘట్టం: ఆర్థిక సమస్యలతో కె. రామకృష్ణ తోటపల్లి డ్యామ్‌లో దూ కి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్.ఐ జి.కళాధర్ శుక్రవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు గ్రామానికి చెందిన రామకృష్ణ కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక ఇబ్బందుల తో బాధ పడుతున్నాడు. వాటి నుంచి బయటపడలేక ఆత్మహత్య చేసుకున్నట్టు అతని భార్య సంతోషి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చెప్పారు. ఈ నెల 11న తోటపల్లి డ్యామ్‌లో దూకిన రామకృష్ణ శుక్రవారం ఉదయం తోటపల్లి ఎడమ కాలువలో ఒకటవ బ్రాంచ్‌లో కడకెల్ల సమీపంలో మృతదేహమై తేలాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

విధుల్లో ఉత్తములు వీరే...

పార్వతీపురం టౌన్/రూరల్: 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు మంత్రి సంధ్యారాణి, కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ శుక్రవారం ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి పాల్గొన్నారు.



డా. జి.నాగభూషణ రావు, డీసీహెచ్ఎస్ | డా.ఎస్.భాస్కరరావు, డీఎంఅండ్‌హెచ్‌ఓ | ఎం.సుధారాణి, పీడీ డీఆర్‌డీఏ | కె.రామచంద్రరావు, పీడీ డ్వామా | ఎస్.మన్మథరావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి | కె.రాబర్ట్‌పాల్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి | దిలీప్ చక్రవర్తి సాధు, ఎస్‌డీసీ, పార్వతీపురం మన్యం | పి.ధర్మచంద్రారెడ్డి, ఎస్‌డీసీ, పార్వతీపురం మన్యం | కె.హేమలత, డీఆర్‌వో, పార్వతీపురం



వై.క్రాంతికుమార్, జిల్లా ఉద్యాన శాఖాధికారి | ఎల్.రమేష్, డీపీఆర్‌వో | నాగేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా శాఖాధికారి | వి.రాధాకృష్ణ, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి | పి.సింహాచలం, జిల్లా అగ్నిమాపక అధికారి | ఎన్.విజయస్వరూప్, ఎల్‌డీఎం | బి.నాథుడు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ | టి.కనకదుర్గ, పీడీ, ఐసీడీఎస్ | ఆర్.గడ్డెమ్మ, ఈడీ, బీసీ కార్పొరేషన్



ఎస్ఎస్ శోభిక, జాయింట్ కలెక్టర్, పార్వతీపురం మన్యం

ఉత్తమ ఉద్యోగులు వీరే...

పార్వతీపురం టౌన్/రూరల్: భారతదేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విధుల్లో ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ ఎస్‌వీ మాధవ్‌రెడ్డి అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శాఖల వారీగా వీరే.

రెవెన్యూ శాఖ: ఎస్.చిన్నారావు, జి. శ్రీరామ్మూర్తి, పీఎస్ లక్ష్మీకుమార్, కె.చంద్రమౌళి, బి.శివజగన్‌మోహన్, పి.చిట్టమ్మ, సీహెచ్ రాజేష్, ఎం.మంజుష, టి.రామారావు, పి.కరుణాకర్, కె.ఆదిత్య, కె.సాయి మనోజ్‌కుమార్, కె.సుధీర్‌బాబు, పి.ప్రదీప్‌కుమార్, ఎం.పురుషోత్తం, రాఖేష్, మనోజ్, చినబాబు, బి.మనోజ్‌కుమార్, ఎ.అనిల్‌కుమార్, డి.వెంకటరమణ, జి.నరేంద్రప్రసాద్, వెంకటమహేష్, పి.కామరాజు, కార్తీక్, జి.నవీన్, సీహెచ్ అప్పలనాయుడు, ఎం.విష్ణు, డి.అప్పయ్య, డి.ప్రకాష్, ఆర్.మూర్తి, ఎస్.అశోక్, డి.బాబూరావు, కె.సంతోష్‌కుమార్, జి.శ్రీనివాస్, ఎం.సురేష్, బి.ప్రసన్నకుమార్, సీహెచ్ సీత్యనారాయణ, కె.జయప్రకాష్, సీహెచ్ పద్మిణి సువర్ణ, ఎ.మంగమ్మ, కె.రాహుల్, వై.విజయ్‌కుమార్, బోను నాగరాజు, ఎ.జయలక్ష్మి, ఎం.తిరుపతిరావు, ఆర్.వెంకటరమణ, ఎన్.శ్రీనుబాబు, ఎ.గణేష్‌కుమార్, బి.గణపతి, ఎం.మహేష్, బి.రాజశేఖర్, ఎం.జగదీష్, ఎం.సందీప్, బి.నాగరాజు, బి.రమణారావు, వి.ధర్మతేజ, బి.మురళి, డి.గణేష్, పి.రమేష్‌నాయుడు, వి.శిరీష, బి.నారాయణస్వామి, ఎ.పవన్, కొల్లి శ్రీనివాసరావు, ఎం.కోటేశ్వరరావు, ఎం.ఉమామహేశ్వరరావు, డి.నాగరాజు, ఎం.రాజేంద్ర, బి.సాయిపవన్, కె. రాఘవరావు, కె.హరికృష్ణ, జి.మేఘన, బి.సోములు, ఆరిక గౌరీశ్వరీ, వి.కావ్య, బి.గంగమ్మ, ఎం.సావిత్రి, ఎన్.శేఖరం, బాలమురళీకృష్ణ, కె.శ్రీదివ్య, పి.పృధ్వీసేన, ఎల్.సౌజన్య, పి.రాజేశ్వరమ్మ, కె.దుర్గేశ్వర అశోక్, జి.ప్రసాదరావు, వి.బాలు ప్రసాద్, బి.వరలక్ష్మి, యు.దుర్గారావు, ఎస్.శ్రీనివాసరావు, పి.మణిప్రభ, కె.గిరిబాబు, ఎస్.చిన్నమ్మి, ఎం.లక్ష్మీకాంతమ్, ఎస్‌వీ శ్రీహరి, పి.మహేంద్ర, బిడ్డిక శివరామకృష్ణ, ఆరిక గంగమ్మ, జె.దిలీప్‌కుమార్, జి.స్వాతి, డి.రాధమ్మ, ఆర్.ప్రవీణ్‌కుమార్, వై.యేసు, వి.రాధాకృష్ణ.

కంట్రోల్ రూం: బి.దివ్య గాయత్రి, సీహెచ్ శంకరరావు, కె.శివదత్త సాయిసన్యాసిరావు, ఎస్.సాయి కుమార్, ఎ.లక్ష్మీశ్రీనివాస్

డ్వామా: డి.శివరామకృష్ణ, ఎం.వెంకటరమణ, ఎస్ఆర్‌టీపీ శైలజాకుమారి, మధుసూదనరావు, ఎస్.శ్రీగిరి, ఆర్.విద్యాసాగర్, పి.బావాజీ, బి.వెంకటకృష్ణారావు, టి.వెంకటలక్ష్మి, సి.అనంతకుమార్, ఎం.ప్రతాప్, ఇ.చిట్టినాయుడు, కె.మురళీమోహన్, ఎస్.జయరాజు, ఆర్.సురేష్, ఎం.నాగేశ్వరరావు, జె.కళావతి, ఎ.శంకరరావు, నిర్మలకుమార్ ప్రసాద్, బి.మల్లేశ్వరరావు.

వ్యవసాయ శాఖ: ఎం.అశోక్, జె.సౌజన్య, ఎస్.అవినాష్, ఎం.బాబ్జీ, పీవీ రాఖేష్‌కుమార్, ఎస్.శైలజ, వి.రత్నమాల.

పంచాయతీ రాజ్ శాఖ: జె.ఉమామహేశ్వరి, ఎస్.రమేష్, ఎం.విజయరంగారావు, సీహెచ్ జ్యోత్స్న, జి.ఫల్గున, పి.కృపాల్, ఎల్.రవికాంత్, రామ్‌జీ అంబేడ్కర్, బి.సాత్విక.

ట్రైబుల్ వెల్ఫేర్: పి.మురళీధర్, జి.తిరుపతిరావు, వి.శ్రీనివాసరావు, జి.గౌరీశంకరరావు, జి.రాజు, పి.నారాయణరావు, పి.శ్యామమ్మ, కె.బాబూరావు, ఎం.సంతోష్‌కుమార్, పి.క్రాంతికుమార్, పి.రత్నాలు, కె.చంద్రబాబు, జి.వెంకట్రావు, పి.నారాయుడు, జీఎన్ఎస్ నాయుడు, ఆర్.రాజేంద్రనాయుడు, కె.ప్రమీల, ఎం.కిరణ్‌కుమార్, ఎన్.సన్యాసినాయుడు, వి.కళ్యాణ్‌రాం, ఎస్.శ్రీనివాసరాజు, యు.శ్రీను, జి.చినబాబు, హెచ్.శ్రావణి, ఎం.రవికుమార్, ఎం.ఆరిక, ఎస్.ప్రేమకుమారి, ఎ.మంగ, సీహెచ్ రాజమ్మ, టి.సన్యాసిరావు, మణిరాజు, గౌరునాయుడు, ఎస్.అప్పారావు, ఎస్ఎన్ కుమార్.

ఆర్అండ్‌బీ శాఖ: ఎస్.రామచంద్రరావు, ఎన్.యశోద, సీహెచ్ సింహాచలం, కె.లక్ష్మి, టి.రమణ.

పంచాయతీరాజ్ (ఇంజినీరింగ్ శాఖ): డి.చిన్నంనాయుడు, ఎన్.వెంకటరావు, మహ్మద్ ఫరూర్, ఎన్ఎం.కృష్ణమూర్తి ఐ.శ్రీనివాసరావు డి.చంద్రమౌళి, ఎస్.రాధారాణి, ఎం.పార్థసాయి.

ఆర్‌డబ్ల్యూఎస్: పీఎంకే రెడ్డి, ఎస్.సుగుణకుమారి, బి.రమేష్‌నాయుడు, ఎస్.సులేఖ, వి.శ్రీనివాసరావు, ఎ.సత్యనారాయణ, జి.మంగ.

వైద్య ఆరోగ్య శాఖ: డా.కేవీఎస్ పద్మావతి, డా.వినోద్‌కుమార్, డా. పీఎల్ రఘుకుమార్, జేవీ సింహాచలం, జె.గౌడ్, పి.సుజాత, ఎస్.జయ, హేమలత, వి.రజనీ, ఎం.అనురాధ, ఎన్.రత్నప్రసాద్, జి.సింహాచలం, ఎం.సరస్వతి, ఎస్.రత్నమాల, డా. కె.శ్యామల, డా. ఆర్.శ్యామల, డా. కె.సునీల్, సీహెచ్ రత్నమూర్తి, కె.రజని, కె.గోవిందమ్మ, కె.వెంకటలక్ష్మి, ఎన్.మణిప్రియ, ఎ.శిరీష, డి.తిరుపతి, ఎన్.శ్రీనివాస, ఎస్.అనిల్‌కుమార్, వి.త్రినాథ్, బి.చిరంజీవి, పి.వెంకటప్రసాద్.

పోలీసు శాఖ: కె.థామస్‌రెడ్డి, టి.భాగ్యశ్రీ, డి.సరస్వతమ్మ, ఏఎంఎం మేఘన, సీహెచ్ అర్షవర్దన్, వి.సంతోష్‌కుమార్, ఆర్.శంకరరావు, టి.సతీష్‌కుమార్, పి.శ్రీనివాసరావు, బి.అప్పలనాయుడు, పి.రామకృష్ణ, ఎం.గోవింద, బీఆర్ వెంకటేశ్వరరావు, టి.రామినాయుడు, యు.సూరిబాబు, ఎ.పాండురంగ, ఎం.అప్పన్న, జి.సుధామణి, ఎన్.పద్మ, టీవీ తిరుపతిరావు, ఎ.నీలంతరావు, ఎస్‌కె మస్తాన్, జి.సత్యనారాయణ, ఎం.వాసుదేవరావు, ఎన్.శంకర్, సీహెచ్ మహేష్, వై.ప్రియాంక, ఎల్ఎన్ దొర, పి.రవళి, పి.రంగనాధం, పి.ఉమామహేశ్వరరావు, పి.రాంబాబు, జె.రాజేష్, పి.సింహాచలం, పి.ఫల్గుణరావు, వి.కుమార్‌రాజా, డి.ఆదాం, కె.సూర్యారావు, ఆర్.గోవిందరావు, పి.శ్రీనివాసరావు, ఎం.సూర్యారావు, ఎం.బాలకృష్ణ, బి.రవీంద్రరాజు, సీహెచ్ అప్పలరెడ్డి, జి.అనిల్‌కుమార్, ఎం.క్రాంతి కుమార్, పి.లావణ్య, కె.విక్రమరావు, టి.ఈశ్వరరావు, ఎ.మాలతి, ఎం.కృష్ణారావు, ఎస్.తేజస్వరూప్. టి.రాంబాబు, ఎం.మనోహర్, ఎస్ఎం తిరుపతిరావు, కె.వెంకటరమణ, ఎం.లక్ష్మణరావు, సీహెచ్ సింహాచలం టి.నాగేంద్రరావు, ఎస్ఏ ఘపర్, ఎ.చంద్రశేఖర్, ఎం.గోవిందరావు, బీవీ భాస్కరరావు, సీహెచ్ రమణ, ఎస్.శివకుమార్ రాజు, బి.దేముడు బాబు, జి.వేణుగోపాలరావు, ఎం.లక్ష్మణరావు, ఎ.శ్రీనివాసరావు, ఎం.నరేష్, ఎ.కోమలయ్య, ఎం.పరమేశ్వరరావు, కె.కరుణాకరరావు , ఎ.నరేష్, ఎం.సింహాచలం.

అగ్నిమాపక విపత్తుల శాఖ: జి.ప్రభాకరరావు, జి.వాల్మీక, బి.ప్రసాదరావు, ఎన్.శ్రీను, ఆర్.సింహాచలం, కె.తిరుపతిరావు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్: ఎ.శ్రీనివాసరావు, జి.బాబూరావు, ఆర్.చిన్నంనాయుడు, వి.జనార్ధన, వై.గీత, డి.మనోజ్.

అటవీ శాఖ: వై.సత్యనారాయణ, వి.శ్రీనాథ్, పి.రుషికేష్, కె.ఆనంద్‌కుమార్, జి.కేశవరావు, పి.విజయలక్ష్మి, డి.గంగరాజు.

సివిల్ సప్లై: పి.సందీప్ చంద్ర, సీహెచ్ హరిప్రసాదరావు, డి.తేజారాం.

సివిల్ సప్లై కార్పొరేషన్: ఆచార్య కల్యాణ్, యు.వెంకటరమణ, జి.దిలీప్, బి.విజయకుమార్, బిడ్డిక జగన్, జి.ఈశ్వరరావు, పి.తవిటినాయుడు, సవరరాజు కో–ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ : బి.సాయికిరణ్, కె.శైలజ, కె.అప్పలనాయుడు, కెవీ అనంత్‌కుమార్, జి.విజయ్‌కుమార్, ఎం.సృజన, ఎస్.వెంకటసాయిలక్ష్మి.

ఏపీఎస్ఆర్‌టీసీ: ఎస్ఎస్ చలం, ఎంఎస్‌రావు, ఆర్‌పినాయుడు, ఎస్ఎస్ రావు, బి.గోపీనాథ్, ఎం.ప్రసాద్, బి.విష్ణువర్ధన్, టి.పూర్ణాచారి, బీఎస్ రావు, ఎస్‌వీఎస్ రాజు, టి.వినోద్‌కుమార్, పి.వీరాచారి.

బ్యాంకింగ్: హిమాన్స్యూ శంకర్ బెహర, ఎం.మణికుమార్, డి.రాజశేఖర్, డి.సుధాకరరావు, జి.సాయికుమార్, డి.శ్రీనివాసరావు, కె.ప్రశాంత్, కె.శ్రీనివాసరావు, వీఎం కృష్ణారావు, పి.గౌరీశంకరరావు, జి.అశోక్, కె.శ్రీహరి, ఎండీ సమ్‌సూజమ్మ

సెంట్రల్ ఫర్ ఫైనాన్స్ లిటరసీ (సీఎఫ్ఎల్): వీఎస్ కెడీ ఫణికుమార్, పి.కృష్ణకిశోర్.

విద్యా శాఖ: ఎం.రాజు, కె.రంగాచారీ, పి.కృష్ణమూర్తి, జె.నారాయణస్వామి, బి.చంద్రశేఖర్, వి.కిరణ్‌కుమార్, యు. ప్రసాదరావు, కె.రమేష్, డి.గణపతిరావు, వై.గౌరమ్మ, కె.నర్సింహాచారి, జి.రమేష్, ఎం.లక్ష్మణరావు, బి.సూరయ్య, వై.విమలకుమారి.

ఏపీఈపీడీసీఎల్: సీహెచ్ దివ్య, ఎ.ఫల్గుణ, బి.ప్రసాదరావు, డి.సూర్యనారాయణ, ఆర్.తిరుపతిరావు, బి. శ్రీనివాసరావు, బి.జీవరత్నం, ఎ.రాజేంద్రప్రసాద్, ఆర్.రత్నకుమారి, బి.త్రివేణి, యు.ప్రసాదరావు, ఎన్.జోగారావు, ఎం. ఉమామహేశ్వరావు.

గ్రామ పంచాయతీ: ఎం.నాగభూషణరావు, ఎస్ఎస్‌కె శ్రీనివాసరావు, కె.మల్లేశ్వరరావు, పి.మురళీకృష్ణ, బి.రామకృష్ణ, జి.చిరంజీవి, జి.కాంతారావు, పి.అచ్చుతరావు, కె.శ్రీను, పి.నాగవీరశ్రీదేవి, జె.శంకరరావు.

యోగా: మోహన్ గంటాయత్, జె.సింహాచలం, కె.జనార్ధనరావు, ఎస్.గంటాయత్, బి.పార్వతీశం, ఎంవీ రాఘవేంద్ర, పి.నందీశ్వరరావు, పీవీఎస్ఎన్ ప్రసాదరావు, వీకే నాగరత్నం, టి.ధనుంజయరావు, జి.త్రినాధ, పి.భాగ్యశ్రీ, ఎం.ఇందిరాణి, కె.శిరీష

అత్యవసర సర్వీసులు (104, 108, 102): పి.లక్ష్మీనారాయణ, సి.యల్లంనాయుడు, పి.మోహన్, సీహెచ్ గౌరీశంకరరావు, యు.తిరుపతి, ఆర్.శంకరరావు, ఎస్‌వీఎస్‌జీ హరగోపాల్, ఎ.నారాయణరావు, డి.లక్ష్మణరావు, జి. అనిల్‌కుమార్, ఎస్‌సీహెచ్ కృష్ణ, ఎన్.మురళి, కె.సంతోష్‌కుమార్, సీహెచ్ వెంకటనాయుడు.

పశుసంవర్ధక శాఖ: డా. సీహెచ్ దీనకుమార్, డా. జి.గణేష్, డా. ఎం.వెంకటరమణ, డా. బి.శ్రీనివాస్, టి.వెంకటేశ్వరరావు, బి.శ్యామల దేవి, డి.భవానీ.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్: ఆర్.హేమంత్‌కుమార్, యు.దేవీవరప్రసాద్, కె.శివకృష్ణ, పి.మాధురి, పి.బంగార్రాజు, ఎం.ప్రమీల, ఎస్. వెంకటరమణ.

ఏపీ ఎస్‌హెచ్ సీఎల్: ఎ.రమేష్, జి.సోమేశ్వరరావు, జి.అచ్చియమ్మ, డి.వెంకటరమణ.

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్: కె.శ్రీనివాసరావు, జి.అన్నపూర్ణ, బి.రవికుమార్, కె.మహేష్

ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్: జి.సీతారాం, పి.లావణ్యకుమారి, ఎం.లక్ష్మణరావు

బీసీ వెల్ఫేర్: సీహెచ్ హారిక, పి.పద్మజ, బి.బేబీ జయశ్రీ, ఎ.చంద్రశేఖర్, పి.గౌరీశ్వరీ.

ఎస్సీ వెల్ఫేర్ : పి.రాణి, పి. ధర్మారావు, ఆర్.బాలభాస్కరరావు, ఆర్.సింహాచలం.

స్కిల్ డవలప్‌మెంట్: టి.రాంబాబు, జి.సురేష్, బి.వెంకటరమణ, బి.శ్రీనివాసరావు.

డీఆర్‌డీఏ: పి.అప్పలనాయుడు, ఎం.చింతల్లి, బి.వైకుంఠరావు, కె.మల్లేశ్వరరావు, బి.చంద్రమౌళి.

కమర్షియల్ ట్యాక్స్: వి.గజలక్ష్మి, డి.శ్రీనివాసరావు, బి.కృష్ణారావు, వై.శంకరరావు.

ఎకనమిక్స్ అండ్ స్టేటస్టిక్స్: బి.చిన్నికృష్ణ, జె.లక్ష్మణరావు, ఎస్.తవుడు, ఎం.సౌందర్య.

విజిలెన్స్: సీహెచ్ సత్యనారాయణ, జి.ప్రేమ్‌కుమార్, ఎం.రవికుమార్.

వాతావరణ శాఖ: ఎ.డిల్లేశ్వరరావు, పి.నారాయణ, బి.శంకరరావు, వి.విజయలక్ష్మి.

ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్: ఎస్.రవణ, జి.ప్రదీప్‌కుమార్, కె.అప్పలనాయుడు.

ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ సొసైటీ: ఎం.తిరుపతిరావు, డాక్టర్ రామ్‌ప్రసాద్ సాహు, ఎస్.బలరాం

వాటరు రిసోర్సు మేనేజ్‌మెంట్: టి.రఘునందనాయుడు, యు.మురళీధరరావు, బి.నరేష్, పి.వపన్‌కుమార్, పి. సౌజన్య, ఎ.కుమారి.

అగ్రికల్చర్ మార్కెటింగ్: బి.శ్రీనివాసరవు, టి.నరేష్ కుమార్, వై.సంధ్య.

టెక్నికల్ ఎడ్యుకేషన్: జి.నరేష్‌బాబు, కె.రమణమూర్తి, ఎ.సూర్యనారాయణ.

లేబర్ డిపార్ట్‌మెంట్: పి.సువర్ణ, జి.సంతోష్‌కుమార్, టి.రజని.

ఉద్యానవన శాఖ: వై.క్రాంతికుమార్, టి.దినేష్, ఎస్.షర్మిల.

జైళ్ల శాఖ: ఎస్.జగదీశ్వరరావు. కె.శంకరరావు, సీహెచ్ రమణమ్మ.

మైక్రో ఇరిగేషన్: జి.సతీష్‌కుమార్. వై.ప్రత్యూషభాను, ఎండీ నురాణి.

మెప్మా: ఎస్.ప్రశాంతి, జి.రాజేష్, ఎన్.యేసు.

మలేరియా శాఖ: బి.దుర్గానాయక్, జి.అప్పలనాయుడు, బి.లక్ష్మణరావు.

మైన్స్: టి.రామకుమార్, జి.సంతోష్.

జీసీసీ: జె.రామారావు, జి.అప్పారావు.

సెరీ కల్చర్: ఎ.కళారాణి, పి.దుర్గమ్మ.

కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్: బి.సత్యంనాయుడు, వి.ఉపేంద్ర.

పరిశ్రమల శాఖ: పి.సీతారాం, ఎన్.పవన్‌కుమార్.

ఏపీఎం ఎస్ఐడీసీ: ఎ.రాజారత్నంనాయుడు, ఎస్.రాజారావు.

ఆయుష్: డా. బి.సుశీల, బి.శ్రీనివాసరావు.

ట్రెజరీ: టి.వెంకట్రావు, ఎన్ఎస్‌సీహెచ్ శంకరరావు.

ఎండోమెంట్స్: ఎన్.రాజకుమారి, బి.అప్పలనాయుడు.

యుఐడీఏఐ: బి.శివ, డి.రవికుమార్.

ఎన్‌టీఆర్ వైద్యసేవ: బి.రాంబాబు, ఎన్.రాజ్‌కమల్.

ఎన్జీవోస్: పుష్పగిరి, సంజీవ.

కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్: పి.చంద్రశేఖరరావు, జి.మాధవనాయుడు.

భూగర్భ జలవనరుల శాఖ: ఎం.శైలజ.

సైనిక సంక్షేమ శాఖ: ఎస్.శివసాగర్.

ఆర్‌డబ్ల్యూఎస్: పీఎంకే రెడ్డి.

యోగాంధ్ర క్యాంపెయినింగ్: డా. టి. జగన్‌మోహన్ రావు, డా. రమణకుమార్.

డ్రగ్ కంట్రోల్: ఆశాషేక్.

టిడ్కో: కె.కాంతారావు.

రెడ్ క్రాస్ సొసైటీ: పి.కొండలరావు.

విద్యార్థి విభాగం: కె.ఆదిత్య.

కొత్తవలసను ముంచెత్తిన వాన



కొత్తవలస- విజయనగరం రోడ్డులో నిలిచిపోయిన వర్షపు నీరు

- జలమయమైన రైల్వే అండర్ బ్రిడ్జీలు
- కొత్తవలస జంక్షన్ జలమయం

కొత్తవలస : మండలంలోని శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఇంత పెద్ద వర్షం గతంలో ఎన్నడు కురవలేదని స్థానికులు పేర్కొన్నారు. ఏకధాటిగా రెండు గంటలకు పైగా వర్షం కుండపోతగా కురవడంతో రైల్వే అండర్ బ్రిడ్జీలు, కొత్తవలస జంక్షన్ జలమయమయ్యాయి. ముఖ్యంగా కొత్తవలస జంక్షన్ సమీపంలో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తిగా వర్షం నీటితో నిండిపోయింది. ఈ వరద నీటిని అరికట్టేందుకు ఇటీవల సుమారు రూ 3.కోట్లతో నిర్మించిన పై కప్పు నిరుపయోగంగా మారింది. బ్రిడ్జి నీటితో నిండిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. అలాగే కొత్తవలస – విజయనగరం, కొత్తవలస – విశాఖపట్నం రోడ్డు పూర్తిగా వర్షం నీటితో నిండిపోయాయి. కొత్తవలస రైల్వే స్టేషన్‌ను సైతం వర్షం నీరు ముంచేసింది.



కొత్తవలస రైల్వే అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోవడంతో రాకపోకలకు అవకాశం లేకపోవడంతో నిలిచిపోయిన జనం



వర్షం నీటితో నిండిపోయిన కొత్తవలస రైల్వే బ్రిడ్జి



కొత్తవలస - విశాఖపట్నం జాతీయ రహదారిపై వర్షపు నీరు

అనుమానాస్పదంగా ఎలక్ట్రీషియన్ మృతి



ఘటనా స్థలంలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ సతీష్‌కుమార్

పెందుర్తి:

భార్యతో గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన పెందుర్తిలో చోటు చేసుకుంది. సీఐ కేవీ సతీష్‌కుమార్ తెలిపిన వివరాలు.. పెందుర్తి నటరాజ్ థియేటర్ సమీపంలోని నేల బావిలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మృతుడు విజయనగరం జిల్లా జామి మండలం మామిడిపల్లికి చెందిన రావురు ప్రసాద్(25)గా గుర్తించినట్లు వెల్లడించారు. ప్రాథమిక సమాచారం మేరకు కొన్నాళ్లుగా భార్యతో వివాదాల కారణంగా తల్లితో స్వగ్రామంలో నివాసం ఉంటున్నాడని తెలిపారు. వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్ అయిన ప్రసాద్ మూడు రోజుల క్రితం పని మీద వెళుతున్నానని తల్లికి చెప్పి, తిరిగి ఇంటికి రాలేదన్నారు. ఈ క్రమంలో ప్రసాద్ ఆత్మహత్యకు పాల్పడ్డాడా? మరేదైనా కారణంతో మృతి చెందాడా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఎక్సైజ్ అధికారులకు ప్రశంసాపత్రాలు



అమరావతిలో ప్రశంసాపత్రాలు అందుకున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

విజయనగరం టౌన్:

ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది అమరావతిలో శుక్రవారం జరిగిన జెండాపండగలో రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వారిలో విజయనగరం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్రరావు, సూపరింటెండెంట్ జీవన్ కిశోర్, రాజాం హౌస్ ఆఫీసర్ ఆర్.జైభీమ్, విజయనగరం ఎక్సైజ్ ఎస్ఐ సీహెచ్ రాజశ్రీ, నెల్లిమర్ల కానిస్టేబుల్ సీహెచ్.సంతోష్ పార్వతీపురం టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ పి.పావని ఉన్నారు. వీరికి జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

రామతీర్థంలో వైభవంగా శ్రావణమాస పూజలు

నెల్లిమర్ల రూరల్: శ్రావణమాసం నాలుగో శుక్రవారం రామతీర్థంలోని మహాలక్ష్మి అమ్మవారిని గాజులతో అర్చకులు సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, వివిధ రకాల ఫల రసాలు, గంధంతో పంచామృతాభిషేకాలు జరిపించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ క్షేత్ర పాలకుడైన శ్రీ ఉమా సదాశివాలయంలో కామాక్షి అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు.

కార్యక్రమంలో ఈఓ వై శ్రీనివాసరావు, అర్చకులు సాయిరామాచార్యులు, నరిసింహాచార్యులు, మల్లికార్జునశర్మ, కిరణ్, పవన్, రామగోపాలాచార్యులు పాల్గొన్నారు.



గాజుల అలంకరణలో రామతీర్థం శ్రీమహాలక్ష్మి అమ్మవారు